రాయల్ జర్నలిజం
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారీగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు: 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 106 | మంగళవారం 20 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 106 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 TUESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## జంగారెడ్డి గూడెంలో మరణాలు.. టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం

అమరావతి: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు. కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలకు సంబంధించి జంగారెడ్డి గూడెం పోలీస్‌స్టేషన్‌లో నాలుగు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల పరిస్థితిపైనా అధ్యయనం చేయాలని టాస్క్‌ఫోర్స్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరణాలపై లోతుగా అధ్యయనం చేసి, బాధ్యులెవరో గుర్తించాలని, సాంకేతికపరమైన సిఫార్సులు కూడా చేయాలని ఆదేశించింది. కల్తీ మద్యం కారణంగా దాదాపు 22 మంది అప్పట్లో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.


## మీది ఏ రకం క్షమాపణ?...

# కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్య ప్రదేశ్ మంత్రి వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ : సైనిక అధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన చెప్పిన క్షమాపణ ఏమాత్రం సరిపోదని, "ఈ వ్యాఖ్యలు దేశానికే తలవంపులు తెచ్చేలా ఉన్నాయని" అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. సోమవారం నాడు ఈ కేసుకు సంబంధించిన విచారణ సందర్భంగా, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం మంత్రి విజయ్ షా తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "మంత్రిగారి వ్యాఖ్యలతో యావత్ దేశం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. నిజాయతీగా క్షమాపణ చెప్పడం ద్వారా లేదా సరైన పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయడం ద్వారా తన తప్పును సరిదిద్దుకోవాలని మంత్రికి సూచించింది. ఇలాంటి అనాలోచిత వ్యాఖ్యలు చేసే ముందు సున్నితత్వాన్ని పాటించాలని హితవు పలికింది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ మంత్రి విజయ్ షా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ సందర్భంగా, మంత్రి క్షమాపణ చెప్పారా అని ధర్మాసనం ప్రశ్నించగా, ఆయన తరఫు న్యాయవాది ఇప్పటికే క్షమాపణ చెప్పారని తెలిపారు. అయితే, ఆ క్షమాపణలోని నిజాయతీని, ఉద్దేశాన్ని కోర్టు ప్రశ్నించింది. జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, "ఈ విషయం చాలా సున్నితమైనది... మీరెలాంటి క్షమాపణ చెప్పారో మేం చూడాలనుకుంటున్నాం... క్షమాపణ అనే పదానికి ఓ అర్థం ఉంది... కొన్నిసార్లు పరిణామాల నుంచి తప్పించుకోవడానికి... కొన్నిసార్లు మొసలి కన్నీరు కార్చడానికి చెబుతారు... మీది ఏ రకం?" అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో మంత్రి విజయ్ షా అరెస్టుపై స్టే విధిస్తూనే, ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి వీల్లేదని ధర్మాసనం హెచ్చరించింది. "ఆయన తన చర్యలకు తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సిందే. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. దీన్ని రాజకీయం చేయడానికి మేం అనుమతించం" అని జస్టిస్ కాంత్ రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. మంగళవారంలోగా సిట్‌ను ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ దర్యాప్తు బృందంలో రాష్ట్రం బయటి నుంచి ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు ఉండాలని, వారిలో కనీసం ఒకరు మహిళా అధికారి అయి ఉండాలని స్పష్టం చేసింది. మే 28వ తేదీ నాటికి సిట్ తన దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. "మనది చట్టబద్ధ పాలన అనుసరించే దేశం, ఇది అత్యున్నత స్థాయిలో ఉన్నవారి నుంచి అట్టడుగున ఉన్నవారి వరకు అందరికీ ఒకేలా వర్తిస్తుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. జరగబోయే సిట్ దర్యాప్తు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ఒక 'అగ్నిపరీక్ష' వంటిదని, ఈ కేసును తాము నిశితంగా పర్యవేక్షిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

## కాళేశ్వరం ఆనకట్టల విచారణ కమిషన్ గడువు పొడిగింపు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీవల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## గాజా మొత్తాన్ని స్వాధీనం చేసుకుంటాం: నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : గాజా మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు) వెల్లడించారు. ఇజ్రాయెల్– హమాస్ ల మధ్య ఉద్రిక్తతల వేళ గాజాలో మరోసారి దాడుల తీవ్రతను పెంచిన నేపథ్యంలో ప్రధాని నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. దౌత్య కారణాలకు లోబడి గాజాలో క్షామాన్ని నివారించాల్సి అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. "మా పోరాటం తీవ్రస్థాయిలో ఉంది. మేం పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గేదేలేదు. విజయం సాధించాలంటే.. మనల్ని అడ్డుకోలేరనే విధంగా వ్యవవహరించాలి" అని టెలిగ్రామ్ వేదికగా నెతన్యాహు ఒక వీడియోను పోస్టు చేశారు. మరోసారి ఇజ్రాయెల్ గాజాపై దాడుల తీవ్రతను పెంచింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరిపింది. ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26మంది.. మొత్తంగా 103 మంది మరణించారని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులను తీవ్రం చేసినట్లు ఇటీవల నెతన్యాహు వెల్లడించిన సంగతి తెలిసిందే.

**పాక్ ప్రజల దైన్యం.. ఆ దేశ సైన్యం!**

తాజాగా గాజాలోని రెండో అతి పెద్ద నగరమైన ఖాన్ యూనిస్, సమీప ప్రాంతాలను ఖాళీ చేయాలని స్థానిక ప్రజలకు ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. వాటిని ప్రమాదకరమైన పోరాట ప్రాంతాలుగా పరిగణిస్తునట్లు పేర్కొంది. మరోవైపు దోహాలో జరుగుతున్న చర్చల్లో హమాస్ బహిష్కరణ అంశాన్ని ఇజ్రాయెల్ తెరపైకి తీసుకొచ్చిందని తెలుస్తోంది. యుద్ధం శాశ్వతంగా ఆగాలంటే గాజా పాలన నుంచి హమాస్ వైదొలగాలని, ఆయుధాలు అప్పగించాలని, ఆ సంస్థ ఉగ్రవాదులంతా ఇతర దేశాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తోంది. అయితే గాజా నుంచి వెళ్లడానికి, ఆయుధాల అప్పగింతకు తాము సిద్ధంగా లేమని హమాస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల పశ్చిమాసియా పర్యటనకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గాజా గురించి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్.. దానిని అమెరికా నియంత్రణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "గాజా ఫొటోలను చూశాను. అక్కడ ఒక్క భవనమూ లేదు. అన్నీ కుప్పకూలాయి. ఆ శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారు. ఇది అంగీకారయోగ్యం కాదు. గాజాను అమెరికా తీసుకోవాలని అనుకుంటున్నాను. స్వేచ్ఛా మండలంగా దాన్ని మలచాలి. గాజాకు సంబంధించి నాకు మంచి ఆలోచనలు ఉన్నాయి" అని పేర్కొన్నారు.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా...

### హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం




అమరావతి: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేట ర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు .రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## కేంద్రంపై సంజయ్ రౌత్ విమర్శలు.. స్పందించిన శరద్ పవార్



న్యూఢిల్లీ : దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంతర్జాతీయ అంశాల్లో పార్టీ రాజకీయాలను పక్కన పెట్టాలని ఎన్సీపీ (శరద్ పవార్) అధినేత శరద్ పవార్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ దేశాలకు పంపుతున్న ప్రతినిధి బృందాలను బహిష్కరించాలన్న శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ పిలుపుపై ఆయన స్పందించారు. పహల్గామ్ దాడి, అనంతరం పాకిస్థాన్ చేపడుతున్న కార్యకలాపాల నేపథ్యంలో, ఉగ్రవాదంపై భారతదేశ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు ప్రతినిధి బృందాలను వివిధ దేశాలకు పంపుతోంది. అయితే, ఈ బృందాలు ప్రభుత్వ 'పాపాలు, నేరాల'ను సమర్థించడానికి వెళుతున్నాయని ఆరోపిస్తూ, ఇండియా కూటమిలోని పార్టీలు ఈ పర్యటనలను బహిష్కరించాలని సంజయ్ రౌత్ ఆదివారం పిలుపునిచ్చారు. సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై శరద్ పవార్ స్పందిస్తూ, "అంతర్జాతీయ సమస్యలు తలెత్తినప్పుడు, పార్టీల మధ్య రాజకీయాలను పక్కన పెట్టాలి. ప్రస్తుతం కేంద్రం కొన్ని ప్రతినిధి బృందాలను ఏర్పాటు చేసింది. కొన్ని దేశాలకు వెళ్లి పహల్గామ్ దాడి, పాకిస్థాన్ కార్యకలాపాలపై మన దేశ వాదనను వినిపించే బాధ్యతను వారికి అప్పగించింది" అని అన్నారు. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు సంజయ్ రౌత్‌కు ఉందని, అయితే ఆయన పార్టీ (శివసేన–యూబీటీ) నుంచి కూడా ఒక సభ్యురాలు ప్రతినిధి బృందంలో ఉన్న విషయాన్ని శరద్ పవార్ గుర్తు చేశారు. "ఈ విషయంలోకి స్థానిక రాజకీయాలను లాగకూడదని నేను భావిస్తున్నాను" అని పవార్ స్పష్టం చేశారు. గతంలో పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు, బీజేపీ నేత అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో ఐక్యరాజ్యసమితికి పంపిన ప్రతినిధి బృందంలో తాను కూడా సభ్యుడిగా ఉన్న విషయాన్ని పవార్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహారాష్ట్రలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో శివసేన (యూబీటీ), కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. ప్రపంచ రాజధానులకు వెళ్లనున్న ఏడు ప్రతినిధి బృందాల్లో మొత్తం 51 మంది రాజకీయ నాయకులు, పార్లమెంటేరియన్లు, మాజీ మంత్రులు ఉన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) వర్కింగ్ ప్రెసిడెంట్, బారామతి ఎంపీ సుప్రియా సూలే ఒక ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఉండగా, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన నుంచి ప్రియాంక చతుర్వేది ప్రాతినిధ్యం వహిస్తున్నారు.


# ఎడిటోరియల్

## మావోయిస్టులు.. పంథా మారితేనే మంచిది!

పిట్టల్లా రాలిపోతున్నారు.. మరో ప్రపంచం సాధించాలని పోరుబాట పట్టిన అప్పటి లేబ్రాయపు కార్యశూరులు.. తర్వాత కాలంలో ఆ దారే ఎన్నుకున్నవారు. మనకేం, "ఊగరా, ఊగరా, ఊగరా! ఉయ్యాలలాగ బాగా ఊగరా!" అని ఇంట్లో కూర్చునే కీర్తించగలం. ఇంకొంచెం ధైర్యం ఉంటే ప్రకటనలు విడుదల చేయగలం. సాహసిస్తే, నిరసన సభలు నిర్వహించగలం. నేనూ ఆ తానులో ముక్కనే.."అసలు ఇన్నేళ్లుగా ఎందుకిలా జరుగుతోంది? ఇలా జరగకుండా ఉండే వీలుండేదా?" అంటే, నా సమాధానం ఔననే. ఆర్థిక, సామాజిక మార్పులకు రాజ్యాంగ బద్ధమైన మార్గాలన్నీ మూసుకుపోవడానికి కారణం, ఆ తోవలంట నడిచే జన సముదాయం లేకపోవడమే. అణగారుతున్న కార్మిక, కర్షక, శ్రమ జీవులకు సరైన నాయకత్వం లేకపోవడమే. కార్మిక సంఘాల ప్రథమ ప్రాధాన్యం రాజకీయ ప్రయోజనాలు కావడమే. ఇందుకు ఒకే ఒక్క మినహాయింపు. అదే భావజాలం గల కార్మిక నాయకత్వం. వారి సభ్యత్వం, ప్రభావం స్వల్పం. 1980లలో కేంద్ర కార్మిక విద్యాధికారిగా రాజమహేంద్ర వరంలో పనిచేసేవాడిని. ఉద్యోగ విధులలో భాగంగా ఉభయ గోదావరి జిల్లాలలో గ్రామీణ కార్మికులకు ఐదు రోజుల కార్మిక విద్యా కార్యక్రమాలు నిర్వహించేవాడిని. మా విద్యాసంస్థ పొరుగు సేవల ఉద్యోగులు నిర్వహించే రెండు రోజుల కార్య క్రమాలను పర్యవేక్షించే వాడిని. ఆ కార్యక్రమాలలో ప్రధానంగా వ్యవసాయ కార్మికులు సంఘాలుగా ఏర్పడవలసిన అవ సరాన్ని, వాటి నిర్మాణాన్ని, విధులని, నమోదు ప్రక్రియను వివరించడం, వెట్టిచాకిరి నిర్మూలన, స్త్రీ పురుష కార్మికులకు సమాన వేతనాల చెల్లింపు, భూపరిమితి చట్టం ప్రయోజనాలు బోధించేవాళ్లం. అలా ఒక ఐదు రోజుల గ్రామీణ కార్మిక విద్యా కార్యక్రమం బుట్టాయిగూడెం సమితి కార్యాలయంలో నిర్వహిస్తున్నాను. ఆ కార్యక్రమానికి హాజరవుతున్న గిరిజనులు కొందరు రెండోరోజున " మీరు ప్రభుత్వ అధికారేనా"? అని అన్నలు అడగమన్నారు" అని చెప్పారు. ముందు అలా అడగమన్నవారు క్రైస్తవ మిషనరీలేమో అనుకున్నాను.ఆ రాత్రి భోజనానికి అక్కడున్న ఒకే ఒక హోటల్‌కి వెళ్తే, ఆ మట్టి గోడల మీద "తునికాకు సేకరణకు ఇచ్చే మొత్తం (ఎంతో గుర్తులేదు) పెంచాలన్న ఎర్రటి అక్షరాలు కనబడ్డాయి. మరుసటి రోజు కార్యక్రమంలో "అన్నలంటే.." అని అడిగాను. సూటిగా జవాబు చెప్పకుండా, "మీరు అనుకుంటున్నవారే" అన్నారు. అంతటితో ఊరుకోకుండా, "వారిని కలవవచ్చా" అని అడిగితే, కనుక్కొని చెప్తామన్నారు. నాలుగో నాడు "రావచ్చున్నారు" అనే కబురు తెచ్చారు. ధైర్యం చేయలేకపోయాను. మర్నాడు కార్యక్రమం ముగించుకుని, తోక ముడుచుకుని ఇంటిదారి పట్టాను.మన సామూహిక నిష్క్రియే అన్నలు ఆ బాట పట్టడానికి కారణమైంది. మనం నడవడానికి కూడా సిద్ధం కాకపోవడంతో వాళ్లు పరుగెత్తవలసి వచ్చింది. ఐతే, సాయుధ పోరాట ఉద్యమం పూర్తిగా విఫలమైందని భావించనక్కరలేదు. నేడు అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాలుగా ప్రభుత్వాలు సాగాలని గుర్తించడం, నాడు " గరీబీ హటావో" లాంటి రాజకీయ నినాదాలు తప్పనిసరి కావడం తత్ఫలితమే. అందు వల్లనే అమానుష అత్యవసర పరిస్థితి పాలన నాడే 20 సూత్రాల ఆర్థిక పథకం ప్రకటించడం. ఆ అందిన అవకాశాన్ని పౌర సమాజం వినియోగించుకుని ఉంటే, అందుకు పూనుకునే నాయకత్వం ఉండి ఉంటే... భూ సంస్కరణలు, వెట్టి చాకిరీ నిర్మూలన, మొదలైన సమాజాభ్యుదయ శాసనాలు యధాతథంగా అమలై ఉంటే యవ్వనం అడవుల పాలై రక్తం పారించడానికి, రక్తం ఓడడానికి విరామం ఉండేదేమో?మా గ్రామీణ విద్యాకార్యక్రమాలలో సంక్షేమ పథకాల అమలు బాధ్యత ఉన్న అధికారులను అతిథి ఉపన్యాసకులుగా పిలిచేవాడిని. అలా ఒక కార్యక్రమంలో బ్యాంక్ అధికారొకరు మాట్లాడారు.. తర్వాత ఆ గిరిజనులను "మీకు బ్యాంక్ ఖాతా ఉందా?" అని అడిగితే, వారిలో ఒకరిచ్చిన సమాధానం నాకింకా జ్ఞాపకం ఉంది. అతని మాటల్లో రాయలేను.. కానీ, అతనన్నది "మాకు ఒక్కటే బ్యాంకు తెలుసు. అది గుద్దుల బ్యాంకు. సంత రోజున 100 రూపాయలు అప్పు తీసుకుంటే, అమ్మవారి పేరున 10 రూపాయలు మినహాయించి, 90 రూపాయలు చేతిలో పెడతారు. వారం తిరిగి, మళ్లీ సంత రోజు వచ్చినప్పుడు వడ్డీ 10 రూపాయలు కలుపుకుని 110 రూపాయలు ఇవ్వకపోతే వీపు వంచి పిడిగుద్దులు గుద్దుతారు." అని చెప్పారు.ఇంకోసారి మైదానం ప్రాంతంలోని దళితవాడలో రెండు రోజులు కార్యక్రమం జరుగుతోంది. పర్యవేక్షణకు వెళ్ళాను. నన్ను పరిచయం చేసిన తర్వాత, శిబిరంలో ఒకరు " మీ మాస్టారు మాతోపాటు పెట్రోల్ బంక్ యజమానిని కూడా చేర్చారు" అని నవ్వుతూ ఫిర్యాదు చేశారు. నేను ఇదేమిటన్నట్టు, ఆ గ్రామీణ విద్యాబోధకుడి వైపు చూశాను. అతను లోస్వరంతో తర్వాత "చెప్తానండి" అన్నారు. తర్వాత చెప్పినది విని అరుదుగా పత్రికలలో వచ్చే వార్తలు నిజమే అని తెలుసుకున్నాను. ఆ పెట్రోల్ బంకు వాస్తవ యజమాని ఆ గ్రామ సర్పంచి. దళిత వ్యవసాయ కార్మికుడి పేరిట ప్రభుత్వ చమురు సంస్థ పెట్రోల్ బంక్ కేటాయించేటట్టు ఆయన కథ నడిపారు. కాదంటే ఆ ఊరిలో మనుగడే వుండదట. ఆ అకృత్యానికి పై స్థాయి పెద్దలెవరో సహాయపడివుంటారు. అధికారులు కక్కుర్తి పడి ఉంటారు.కానీ, కాలక్రమంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, సంక్షేమ పెట్టుబడిదారీ వ్యవస్థగా మారక తప్పదని గ్రహించింది. కమ్యూనిజం కనుమరుగైంది. అత్యాధునిక శాస్త్ర సాంకేతిక రంగాల కారణంగా చెదురు మదురు సాయుధ పోరాటాలను నిర్దయగా అణచివేసే అవకాశం ఏర్పడింది. ఈ వాస్తవాలు గ్రహించి అన్నలు, అక్కలు తమ పంథా వీడి, సామాజిక న్యాయ సాధనకు శ్రామిక కార్మిక వర్గానికి నాయకత్వం వహించి, తొలి అడుగుగా ప్రభుత్వ శాసనాలు, పథకాలూ తూ.చా తప్పక అమలు చేయడం అనివార్యమయ్యే దిశగా మహాప్రస్థానం మొదలెట్టాలి.

## పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

### ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ



ఏలూరు:మే 19: ఏపీలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియకు పదోన్నతుల్లో తక్షణమే జీవో విడుదల చేయాలని ఏపీ జెఏసీ జోనల్ ఛైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏలూరు విచ్చేసిన పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి ఉద్యోగ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కొడమంచిలి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీలో ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేసేందుకు విడుదల చేసిన గజిట్లో పదోన్నతి ప్రక్రియలో రిజర్వేషన్ అమలు చేయాలని ఉంది కానీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.46లు పదోన్నతి ప్రక్రియను మరిచారన్నారు. దీని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు పదోన్నతిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన చేసి మంగళవారం అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే క్యాబినెట్ లో చర్చించి జీవో విడుదల చేయాలని యూనియన్ నాయకుడు బొల్లిపో మధు శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మెరిపో సూరిబాబు, నీడా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ , అటవీ శాఖల అధికారులు సమన్వయముతో..


# నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల) మే 19 : నాటు సారా తయారీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్లను నాటు సారా రహిత జిల్లాగా తయారు చేయడానికి లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.నాటు సారా నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని తలపెట్టిందని ఆయన అన్నారు. జిల్లాలో నాటు సారా నిర్మూలన పై పొబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులను ఆయన ఆరా తీశారు. నవోదయం 2.0 అమలుపై వారు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ కు ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో బాపట్ల, చీరాల, స్టువర్టుపురం లో ఎరుకుల కులం వారు ఎక్కువగా ఉన్నందున, అక్కడకు తనిఖీలకు వెళ్ళిన సమయంలో వారు ఎస్.టి యాక్ట్ ద్వారా కేసులు పెడతామని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు జిల్లా కలెక్టర్ వివరించారు. నాటు సారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో గ్రామ సభల ద్వారా, కళాజాతర్ల ద్వారా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా, ప్రచార రధాల ద్వారా, కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచార కార్యక్రమం చేయాలని ఆయన అన్నారు. నాటు సారా తయారీ, అమ్మకాలు, రవాణా విషయంలో మూడు విభాగాలకు సంబంధించి 16 గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. రాబోవు 15 రోజులలో జిల్లాలో నాటు సారా తయారు చేసే సమస్యత్మకమైనటువంటి 16 గ్రామాలలో విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ,పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజలకు నాటు సారా తయారీ ద్వారా కలిగే నష్టాలను, పెనాల్టీలను వివరించి వారిలో భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు. నాటు సారా తయారీ మానుకున్నట్లయితే వారికి జీవనోపాధులు మెరుగుపరచడానికి బ్యాంకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మత్తు టాబ్లెట్లు, చాక్లెట్లు, లిక్విడ్ గంజాయి కనపడడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏ స్థాయి అధికారి అయినా జోక్యం ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా బెదిరింపు చర్యలకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ కు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. డి- అడిక్షన్ సెంటర్లను తనిఖీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ విషయంలో రెడ్ క్రాస్ వారి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పిడి డి ఆర్ డి ఎ శ్రీనివాసరావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ బట్టు,ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరు నియోజకవర్గంలో బీటీ రోడ్లకు కళ...

- రూ.1325 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం
- వింజనంపాడు టు తిమ్మరాజుపాలెంకు రూ.750 కోట్లు
- చింతగుంపలు రోడ్డుకు రూ 1.60 కోట్లు
- కోనంకి జంగేశ్వరపురం వయా వలపర్ల రోడ్డుకు రూ 3.50 కోట్లు
- ఎన్ హెచ్ 16 బొల్లాపల్లి రూ.65 లక్షలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- గత వైసిపి ఐదేళ్ల పాలనలో అరణ్య రోధన
- గుంతలమయంగా గుండెల్లో భయం
- ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో మరమ్మత్తులు
- శ్రమదానం చేసి గుంతలు పూడ్చిన తెలుగు యువత





రాయల్ జర్నలిజం (పర్చూరు) మే 19 : వైసిపి ఐదేళ్ల పాలనలో ముంతల మయంగా మారిన పర్చూరు నియోజకవర్గంలో పలు రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా పర్చూరు నియోజకవర్గంలోని పలు రహదారులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ప్రభుత్వం రూ. 1325 మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. దీంతో పర్చూరులోని పలు రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి. గత ఐదేళ్లు అస్తవ్యస్త అధ్వానపు రహదారులతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఊరట లభించనుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషి ప్రభుత్వం నిర్ణయంతో నిత్యం వందలాది వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్లకు పెట్టకే లకు మోక్షం లభించింది. ప్రధానంగా కోనంకి వలపర్ల, కడవకుదురు ఇంకోళ్లు ప్రధాన రహదారి నుంచి చింత గుంపుల, వింజనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు రహదారులు బీటీ రోడ్లతో ఇక కళకళలాడనున్నాయి.

**రూ. 1325కోట్లు మంజూరు....**

పర్చూరు నియోజకవర్గంలో పలు పల్లెలకు రహదారులకు ఆర్ అండ్ బి కనెక్టివిటీ రోడ్లకు కూటమి ప్రభుత్వం రూ. 13.25 కోట్లు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. ప్రధానంగా ఇంజనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు వయా పోలూరు శ్యామల వారి పాలెం వరకు నాలుగు రిచ్ ల వారీగా మొత్తం 10.50 కిలోమీటర్లు రూ.7.50 కోట్లు తో నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే కడవకుదురు ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చింతగుంపల రహదారి రూ 1.60 కోట్లు మంజూరు చేశారు. ఎన్ హెచ్ 16 కోనంకి నుంచి వలపర్ల వయ జంగమేశ్వరం వరకు మూడున్నర కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టనున్నారు.

**రోడ్డుకో చరిత్ర....**

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం రహదారుల టెండర్లు అన్ని రద్దుచేసి రోడ్ల నిర్మాణానికి అనుమతులు నిలిపివేసింది. దీంతో రహదారుల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయింది. చిన్నగంజాం మండలం చింతగుంపల రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిసి రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టెండర్లు రద్దు చేయడంతో రోడ్డు పనులు నిలిచాయి. గత ఐదేళ్లు గ్రామస్తులు నరకయాతన అనుభవించారు. గుంతలు తేలన రోడ్లతో ప్రజలు ప్రయాణానికి భయభ్రాం తులకు గురయ్యారు. అలాగే వైసిపి హయాంలో ఐదేళ్లు కోనంకి నుంచి వలపర్ల రహదారి మరమతులకు నోచుకోకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. అలాగే వలపర్ల తెలుగు యువత ఆధ్వర్యంలో శ్రమదానం చేసి రోడ్లు గుంతలు పూడ్చారు. పోలూరు వయా వింజనంపాడు ,తిమ్మరాజుపాలెం రహదారి 2014లో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో పది లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. తర్వాత వైసిపి పాలనలో రోడ్డు మరమ్మత్తులు, నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**రాళ్లు తేలిన దారులు...**

వైసిపి అసమర్థ ఐదేళ్ల పాలనలో పర్చూరు నియోజకవర్గంలోని రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఐదేళ్లు రోడ్ల అభివృద్ధికి నోచుకో పోగా మరమ్మత్తులకు కూడా చిల్లి గవ్వ ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. గత 2018 ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచిన రహదారులన్నీ రద్దు చేసి చోద్యం చూశారు. ఎటుచూసిన రాళ్లతో దారులు ...తెరిచిన గుంతలు దర్శనమిచ్చాయి. అస్తవ్యస్త రహదారులతో వాహనదారులు గాయాల పాలయ్యారు. పల్లె ప్రగతికి ఆనవాళ్లుగా నిలిచే రహదారులు రాళ్లు తేలి గుంతలతో అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారుల ఒళ్ళు హూనం అవుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా పలు రహదారులు బీటీ రోడ్లతో నూతన సొబగులు సంతరించుకోనున్నాయి.



# ధాన్యం సేకరణలో జిల్లాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల) మే 19 : రైతులకు మద్దతు ధర కల్పించడంలో భాగంగా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఆమోదించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం అయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డివిజన్, మండల స్థాయి అధికారులతోనూ ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లాలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించాలని జిల్లాకు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. బయట మార్కెట్లో ధాన్యం ధరలు తగ్గడం, అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా ధాన్యం పంట సాగుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచేలా అనుమతులు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు చెప్పారు. స్పందించిన ప్రభుత్వం తాజాగా 25వేల మెట్రి టన్నుల ధాన్యం సేకరణకు అనుమతులు ఇచ్చిందన్నారు. తాజా అనుమతులతో జిల్లాలో మొత్తంగా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పి- ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలు మార్గదర్శిలను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ వెంకటం మురళి ఆదేశించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శిలు అందించే సహాయం ఎలా చేరవేయాలో ప్రణాళికల రూపొందించాలన్నారు. నీటి తీరువా వసూలు జిల్లాలో రూ.19 కోట్లు లక్ష్యం కాగా, గడచిన పది రోజుల్లో రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలో రూ.75 లక్షలు, బాపట్ల డివిజన్ లో రూ.27 లక్షలు, చీరాల డివిజన్ లో రూ.11 లక్షలు సొమ్మును వసూలు చేశామన్నారు. మిగిలినవి లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద పట్టణాలలో 2,500 యూనిట్లను స్థాపించాలని మున్సిపల్ కమిషనర్లకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో సూర్య ఘర్ యూనిట్ల స్థాపన ప్రతి ఎంపీడీవో కి 1500 యూనిట్లను లక్ష్యంగా ఇచ్చామన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలని సూచించారు. వాహనాలకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోగలమన్నారు. రీ సర్వే ప్రక్రియ క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా ఆర్డీవోలు, తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గృహ నిర్మాణ లక్ష్యాలు వేగంగా పూర్తయ్యేందుకు పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బాపట్ల నియోజకవర్గ "మహానాడు "

## భారీగా హాజరు అయిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల) మే 19 : సోమవారం బాపట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయయం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ మహానాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదే



విధంగా ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బలం,బలగం కార్యకర్తలు అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పాటు పడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులలో సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కూడా కూటమి పార్టీల తో కలిసి ముందు వెళ్లి ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త కష్టపడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు భావుడా చెర్మన్ సలగల రాజశేఖర్ బాబు గారు, రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ గారు, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి గారు, నాలుగు మండలల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శు లు,మహిళా కమిటీ నాయకులు,అనుభంద విభాగ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి వనరులకు సంబంధించిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

- జాతీయ ఉపాధి హామీ పనులు జూన్,15 నాటికి 65 శాతం పూర్తి చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచాలి: ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ప్రజలకు జవాబుదారీతనంలో అధికారులు, సిబ్బంది సేవలందించాలి-జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్
- ఏలూరులో అధికారులు, ఎమ్మెల్యే లతో జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో సమీక్షించిన మంత్రి మనోహర్



ఏలూరు, (రాయల్ జర్నలిజం)మే 19 : జిల్లాలో సాగునీటి వనరులకు సంబందించిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి ,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ పూడికతీత పనులు, ఉపాధి హామీ, తాగునీరు సరఫరా, రెవిన్యూ విద్య ఉద్యానవన తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశం ఉందని, దీని కారణంగా వర్షాలు ముందుగా కురిసే అవకాశం ఉండడంతో కాల్వలు, చెరువుల్లో తూడు, పూడికతీత పనులు ఈనెలాఖాలోగా పూర్తిచేసి, శివారు ప్రాంతాలకు కూడా సాగు, త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ కాల్వలు, చెరువులకు సంబంధించి మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 3. 81 లక్షల జాబ్ కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం కోటి 20 లక్షల పనిదినాలు కల్పించాలన్న లక్ష్యానికి కోటి 23 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 50 రోజులల్లో 31. 71 లక్షల పనిదినాలు కల్పించడం జరిగిందని, జూన్ 15వ తేదీ లోగా 65 శాతం పనులు పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన పంటలు మరింత విస్తీర్ణంలో సాగుచేసేలా అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయిల్ పామ్ విస్తరణకు జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రైతుల అవగాహనకు రైతులతో ప్రత్యేక సెమినార్ నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉద్యానవన పంటలు 14 వేల హెక్టార్లలో విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో 13 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. . ప్రభుత్వ స్కూల్స్ లో డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కలిగించడం, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ అనంతరం ప్రభుత్వ పాఠశాలలలో చేర్చే విధంగా తల్లితండ్రులకు అవగాహన కలిగించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేలా చూడాలన్నారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల పోలవరంలో వైద్య సేవల లోపం కారణంగా ఒక గర్భిణీ మహిళా మరణించిన ఉదంతం పై మంత్రి స్పందిస్తూ, ఈ విషయంపై విచారణ చేసి, బాద్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి పనులు పునరావృతం కాకుండా వైద్యాధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలులో మీడియా లో ప్రచురించే, ప్రసారం చేసే ప్రతికూల అంశాలపై సంబంధిత శాఖల అధికారులు అదేరోజు స్పందించి వివరణను తెలియజేయాలన్నారు. అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించే సమయంలో స్థానిక శాసనసభ్యులు ప్రతిపాదనలు కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు.

-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ఆగిరిపల్లి పర్యటనలో పశువుల షెడ్ ఏర్పాటుకు ఆదేశించారని, సదరు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కామవరపుకోట శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ లో ప్రవేశాలు నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయని, వాటిని ఖండించి సదరు కళాశాలలో ప్రవేశాలు మరింత పెరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు వెంటనే పూర్తిచేయాలని, నూజివీడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణాలలో పట్టణ ప్రాంతాలలో అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పంటకు కోడిపెను వైరస్ కారణంగా మామిడి రైతులు నష్టపోతున్నారని, రానున్న సీజన్ కు అయినా, ఈ



వైరస్ సోకకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కలిగించడంతోపాటు, వైరస్ సోకకుండా నిర్మూలన మందులు స్ప్రే చేసేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.

- దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు గోదావరి కాలువకు శివారు ప్రాంతాలైన నియోజకవర్గంలోని కాల్వలు, చెరువులలో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనులు చేపట్టి పూర్తి చేయాలనీ కోరారు. నియోజకవరంలో సాగునీటి కాల్వలు, చెరువులకు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు.
- కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ఉప్పుటేరు ముంపు బారి నుండి ప్రజలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

-ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

-గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ పశువుల షెడ్ల నిర్మాణంలో రైతుల సూచనలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలపై తల్లితండ్రులకు అవగాహన కలిగించి ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ పంట కోత సమయంలో కొందరు రైతులు విద్యుత్ షాక్ తో ప్రాణాలు కోల్పోతున్నారని, దీనిని నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన పంటలను మరింత విస్తీర్ణంలో సాగుచేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉద్యానవన పంటలలో 80 శాతం ఆయిల్ పామ్, 10 శాతం కోకో , 10 శాతం ఇతర ఉద్యానవన పంటలు సాగవుతున్నాయన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటకు ఎంతో అనుకూలమైన పరిస్థితులు ఉన్నకారణంగా ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు జిల్లా, మండల స్థాయిలో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

-జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

ఏలూరు .మారుతోన్న జీవన శైలి, ఆహారపు అలవాట్లే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారకాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లో పనిచేస్తోన్న ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంపును ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరమన్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేందుకు అవసరమైన జీవన విధానాలను, ఆహారపు అలవాట్లను మెరుగుపర్చుకోవాలని హితవు పలికారు. ఇదేసమయంలో నిర్ధారణా పరీక్షలను కూడా క్రమం తప్పకుండా చేయించుకోవడం ద్వారా వ్యాధి తొలిదశలోనే గుర్తించగలిగితే నివారణకు ఆస్కారం పెరుగుతుందన్న ఆలోచనతోనే ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# హైదరాబాద్ టు విజయనగరం.. ఉగ్ర కుట్రతో ఉలిక్కిపడిన తెలుగు రాష్ట్రాలు..



హైదరాబాద్: పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల డెన్‌లను భారత సైనికులను నేలమట్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో 100మంది ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్ యాక్టివ్ అయ్యాయి. సౌదీ అరేబియా ఐసిస్ నెట్ వర్క్ నుంచి ఆదేశాలు అందుకున్న సిరాజ్, సమీర్ హైదరాబాద్ వ్యాప్తంగా పేలుళ్లకు కుట్రపన్నారు. విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్ కలిసి నగరంలో భారీ పేలుళ్లకు ప్లాన్ చేశారు. ఇందు కోసం సిరాజ్ విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేశారు. ఉగ్రవాదుల పన్నాగాన్ని పసిగట్టిన తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆ ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఉగ్రవాదుల నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నిరోజులుగా రెక్కీ నిర్వహిస్తున్నారు. బ్లాస్ట్‌కు ఫండింగ్ చేసిందెవరు? ఎక్కడెక్కడ పేలుళ్లకు ప్లాన్ చేశారన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్రపన్నిన కేసులో విచారణ వేగవంతమైంది. విజయనగరానికి చెందిన సిరాజ్‌తోపాటు, హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సమీర్ కస్టడీ కోసం కోర్టులో ఇవాళ పిటిషన్ వేస్తున్నారు. ఇద్దరినీ కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరిన్ని వివరాలు బయటకు వస్తాయంటున్నారు పోలీసులు.. ఇద్దరి వెనకున్న సూత్రధారులు ఎవరన్న కోణంలో ఫోకస్ చేస్తున్నారు. మరికొందరి పాత్రపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో పేలుళ్ల కోసం ముడి పదార్థాలకు.. నిధులు ఎవరు సమకూర్చారన్న అనే అంశంపైనా దృష్టిపెట్టి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.కాగా.. హైదరాబాద్‌లో గతంలోనూ దిల్ సుఖ్‌నగర్, గోకుల్ చాట్ పేలుళ్లు జరిగాయి. ఇప్పుడు సిరాజ్, సమీర్ పేలుళ్లకు కుట్ర పన్నారు. దీంతో ఉగ్ర కుట్రను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. పేలుళ్ల కుట్రలో ఇంకెంతమంది ఉన్నారన్న కోణంలో పోలీసులు, చీ×ూా అధికారులు దర్యాప్తు చేస్తోన్నారు.తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం చాలా పటిష్టంగా, అలర్ట్‌గా ఉందన్నారు పోలీసులు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు పోలీసులు..

# రూపాయి ఖర్చు లేని ఆలోచన.. గత ప్రభుత్వం చేయలేకపోయింది



హైదరాబాద్: మున్నేరు వాగు వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసింది. దీని ద్వారా 10 %ువీజ% నీటిని మళ్లించి, 2.54 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించవచ్చు. పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాలకు లబ్ధి చేకూరుతుంది. దీని వల్ల సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ ప్రాంతానికి సాగునీరు అందుతుంది. త్వరలోనే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసింది. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగింది. రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన గత ప్రభుత్వానికి రాలేదని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృథాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 %ువీజ% వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించవచ్చు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని మంత్రి అన్నారు. కెనాల్ కోసం నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ మేరకు మంత్రి పొంగులేటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దీని ద్వారా సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృథా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి పాలేరు నియోజకవర్గ రైతాంగానికి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా.. నేడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాలేరు, మధిర, ఖమ్మం, కోదాడ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన పలు శుభకార్యాలకు హాజరయ్యారు. స్థానిక నాయకులు, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అలాగే.. ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు. కాచిరాజుగూడెంలో పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. మంత్రి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా, ఆయన ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు జరిపారు. అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

# ఓ వ్యక్తికి పొలంలో దొరికిన విలువైన వజ్రం.. జాక్‌పాట్ తగిలింది అనుకునేలోపు బ్యాడ్‌లక్ వెంటాడింది!



కర్నూలు: కర్నూలు జిల్లాలో తొలకరి జల్లులు కురుస్తుం డటంతో వజ్రాల వేట ఊపందుకుంది. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వజ్రాల కోసం పొలాల్లో వెతుకుతున్నారు. ఒక్క వజ్రమైనా దొరక్కపోతుందా అని చూస్తున్నారు. ఒక వ్యక్తికి వజ్రం దొరకడంతో దానిని 1.5 లక్షలకు అమ్మినట్లు సమాచారం. రైతులు పొలాల్లో వెతకడం వల్ల పంట నష్టం జరుగుతోందని ఆందోళన చెందుతున్నారు, వ్యాపారులు దళారుల ద్వారా వజ్రాలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో అక్కడ సందడి వాతావరణం కనిపిస్తోంది.తొలకరి చినుకులు పలుకరిస్తే చాలు.. ఆ గ్రామాల్లో వజ్రాలు మెరుస్తాయి.. ఇంకేముంది వజ్రం దొరికితే జీవితం మారిపోతుందనే ఆశతో పొలాల్లో వెతుకుతున్నారు. తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లాలో వజ్రాలు వేట మొదలైంది. రాష్ట్రం నలుమూలల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తరలి వస్తున్నారు. రాష్ట్రంతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు అక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. భోజనం క్యారేజీలు వెంట తెచ్చుకుని మరీ అన్వేషిస్తున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో తుగ్గలికి చెందిన వ్యక్తికి ఓ వ్రజం దొరికింది.. దానిని ఓ వ్యాపారి రూ.1.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ వజ్రం దొరికిన వ్యక్తికి దాని విలువ తెలియక ఇలా తక్కువ ధరకు ఇచ్చాడా అనే చర్చ కూడా జరుగుతోంది.కర్నూలు జిల్లాలోని మద్దికెర, తుగ్గలి మండలాల్లో వజ్రాల కోసం వెతుకులాట జోరుగా సాగుతోంది. వర్షాలు పడగానే చాలామంది పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు, పశ్చిమ గోదావరి, తాడిపత్రి, అనంతపురం, నెల్లూరు, ఆదోని, బళ్లారి, రాయదుర్గం ప్రాంతాల నుంచి చాలామంది వృద్ధులు, నిరాదరణకు గురైన వారు ఇక్కడకు వస్తున్నారు. వీరంతా గ్రామాల్లోని బడుల్లో, గుడుల్లో, సత్రాల్లో తలదాచుకుంటూ వజ్రాల వేటలో మునిగిపోతున్నారు. వజ్రాలు దొరికే ప్రాంతాల్లో వ్యాపారులు దళారులను ఏర్పాటు చేసుకుంటున్నారు. దళారులు ఏ ప్రాంతంలో వజ్రాలు ఎక్కువగా దొరుకుతాయో అక్కడ కాపు కాసి ఉంటారు. సాయంత్రం కాగానే అందరూ ఒకచోట గుమిగూడి దొరికిన రాళ్లను దళారులకు చూపిస్తారు. జొన్నగిరి, పగిడిరాయి, బసినేపల్లి, మదనంతపురం ప్రాంతాల్లో ఇలాంటి ఏజెంట్లు ఎక్కువగా ఉన్నారు.వందలాది మంది పొలాల్లో తిరగడం వల్ల భూమి గట్టిపడిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు వేసిన తర్వాత కూడా పొలాల్లో తిరుగుతూ మొక్కలను తొక్కుతుండటంతో అవి దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే జొన్నగిరిలో కొందరు రైతులు “మా పొలాల్లో వజ్రాలు వెతకరాదు” అని హెచ్చరిక బోర్డులు పెడుతున్నారు. గతంలో వజ్రాలు కొనేవాళ్లు ఒకరిద్దరే ఉండేవారు. అప్పుడు వాళ్లు ఎంత ఇస్తే అంత తీసుకుని వజ్రాన్ని వాళ్ల చేతిలో పెట్టేయాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కొనేవాళ్లు ఎక్కువయ్యారు.. దీంతో వాటి నాణ్యతను బట్టి పోటీపడి ధర చెల్లిస్తున్నారు.వజ్రం విలువ తెలిసిన వాళ్లకు ఏజెంట్లు చెప్పే ధర నచ్చకపోతే వాళ్లు నేరుగా వ్యాపారులకు కబురు చేస్తారు. అప్పుడు వ్యాపారులు అక్కడికి వచ్చి వేలం పాట పెడతారు. ఎవరు ఎక్కువ పాట పాడితే వారికి ఆ వజ్రం దక్కుతుంది. వజ్రాలు వెతికేవాళ్లకు అది అసలు వజ్రమో కాదో కూడా తెలియదు. ఒకవేళ అది వజ్రమైనా దాని విలువ, బరువు తెలియదు. తెల్లగా ఉండే రాయికి ఒక ధర, తేనె రంగులో ఉండే రాళ్లకు మరో ధర ఉంటుంది. ఇలా రంగు, నాణ్యత, బరువును బట్టి వ్యాపారులు ధరలు నిర్ణయిస్తారు. ఈ అమ్మకాలు, కొనుగోళ్లు అన్నీ రహస్యంగానే జరుగుతాయి. ధర నచ్చకపోతే బహిరంగ వేలం కూడా నిర్వహిస్తారు.

# ఏపీ నుంచి మరో కొత్త వందేభారత్ రైలు.. ఈ రూట్‌లోనే, అక్కడికి 8 గంటల్లోనే వెళ్లొచ్చు!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మీదుగా విజయవాడ నుండి బెంగళూరుకు వందేభారత్ రైలు నడపాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు అనుసంధానంగా అమరావతి నుంచి ఈ రైలును నడపాలని భావిస్తున్నారు. ఈ రైలు అనంతపురం లేదా తిరుపతి మీదుగా వెళ్లే అవకాశం ఉంది, దీనిపై రైల్వే శాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీని ద్వారా ప్రయాణికులకు సమయం ఆదా అవుతుంది, రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది.ఆంధ్రప్రదేశ్ మీదుగా కొత్తగా మరో వందేభారత్ రైలు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కోస్తా, రాయలసీమ ప్రాంతాలను కనెక్ట్ చేస్తూ.. అమరావతి ప్రాంతం నుంచి ఈ రైలును నడపాలనే ప్రతిపాదన వచ్చింది. విజయవాడ నుంచి బెంగళూరుకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని ఎప్పటి నుంచో డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లడానికి కనీసం 12 నుంచి 16 గంటల సమయం పడుతోంది. అదే వందే భారత్ రైలు వస్తే ఈ సమయం తగ్గుతుందని.. అమరావతి ప్రాంతానికి కూడా రవాణా సౌకర్యం పెరుగుతుంది అంటున్నారు. ఈ రైలు ఏర్పాటు చేస్తే విజయవాడ వైపు నుంచి బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు, వివిధ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు.ఇప్పటికే కాచిగూడ-యశ్వంత్‌పూర్, గుల్బర్గా-బెంగళూరు వయా అనంతపురం మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఈ క్రమంలో రాజధాని ప్రాంతంలో ఉన్న విజయవాడ నుంచి బెంగళూరుకు వందేభారత్ రైలును నడపాలంటున్నారు. అయితే ఇక్కడ ప్రధానంగా రెండు రూట్లు తెరపైకి వచ్చాయి.కొత్తగా ప్రతిపాదిస్తున్న ఈ విజయవాడ%-%బెంగళూరు రైలును వయా అనంతపురం మీదుగా నడపాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ రైలు విజయవాడ, గుంటూరు, పల్నాడు, నంద్యాల, డోన్, గుంతకల్లు, అనంతపురం, హిందూపురం, యలహంక మీదగా నడపాలనే ప్రతిపాదన ఉందంట. అనంతపురం మీదుగా వెళితే అమరావతికి కూడా కనెక్టివిటీ పెరుగుతుందని భావిస్తున్నారట.తాజాగా మరో ప్రతిపాదన తెరపైకి వచ్చిందట.. విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం మీదుగా బెంగళూరు వెళ్లేలా ప్లాన్ చేయాలని కొందరు కోరుతున్నారు. వారంలో ఆరు రోజుల పాటూ 8 కోచ్‌ల (సీసీ-7, ఈసీ-1)తో ప్లాన్ చేయాలంటున్నారు. ఈ రూట్‌లో వందేభారత్ నడిపినా ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుందంటున్నారు. గతంలో ఏపీకి చెందిన ఎంపీలు ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారు. మరి ఈ కొత్త వందేభారత్ అంశంపై రైల్వే అధికారులు ఈ రిక్వెస్ట్‌పై ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

# ఆన్‌లైన్‌లో బీటెక్ మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ..? ఫీజు వసూళ్ల దందాకు చెక్ పడేనా..?



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజుల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఒక్కో కాలేజీలో ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రతీ కాలేజీలో 70 శాతం సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తే.. మిగిలిన 30 శాతం సీట్లు మేనేజ్ మెంట్ కోటా ద్వారా భర్తీ చేస్తారు. ఇదే ప్రతీ కాలేజీకి వరంగా మారుతుంది. బీటెక్ లో సీఎస్ఈ గ్రూపునకు సంబంధించి ఒక్కో సీటుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల మధ్య ఫీజులను వసూలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఫీజుల విషయంలో అనియంత్రితంగా వ్యవహరిస్తున్నాయి. కళాశాలల యాజమాన్యాలు ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నాయి. ప్రతి కళాశాలలో 70 శాతం సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తుండగా. మిగిలిన 30 శాతం సీట్లను యాజమాన్య కోటా ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇదే కళాశాలలకు వరంగా మారుతోంది. విద్యార్థుల ఎంసెట్ ర్యాంక్, మార్కులతో సంబంధం లేకుండా.. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని యాజమాన్యాలు దోపిడీకి పాల్పడుతున్నాయి. బీటెక్ లో సీఎస్ఈ గ్రూపునకు సంబంధించి ఒక్కో సీటుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంత చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్ని రోజులుగా ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేయాలనే డిమాండ్ పెరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ఎక్కువ డబ్బు చెల్లిస్తే వారికే యాజమాన్య సీట్లను కళాశాలలు అమ్ముకుంటున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నత విద్యా అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ.. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో వెనక్కి తగ్గారు. త్వరలోనే బీటెక్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో దీనిపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 157 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా, వాటిలో దాదాపు లక్ష సీట్లు ఉన్నాయి. వీటిలో 30 శాతం సీట్లను యాజమాన్య కోటా కింద భర్తీ చేస్తారు. ఈ కోటాలోనే నాన్ రెసిడెంట్ ఇండియన్ (ఎన్ఆర్ఐ) కోటా ద్వారా కూడా ప్రవేశాలు కల్పిస్తారు. అయితే.. ఎంసెట్ ద్వారా భర్తీ చేసే సీట్లన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు వచ్చిన ర్యాంకుల ఆధారంగా రిజర్వేషన్లకు అనుగుణంగా భర్తీ చేస్తున్నారు. కానీ, యాజమాన్య కోటా (బి కేటగిరి) సీట్లను మాత్రం యాజమాన్యాలే భర్తీ చేసుకునేలా ప్రభుత్వం అనుమతులు ఇస్తోంది. బి కేటగిరి సీట్లను ఎంసెట్ ర్యాంకు, జెఈఈ ర్యాంకు, ఇంటర్ మార్కుల ఆధారంగా భర్తీ చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ దాదాపు ఏ కళాశాల కూడా ఈ విధానాన్ని అమలు చేయడం లేదు.ప్రతీ గ్రూపుకు ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే.. గత ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వంపై తల్లిదండ్రులు, విద్యార్థులు ఆశలు పెట్టుకున్నారు.ఇంజినీరింగ్ కళాశాలల్లో యాజమాన్య కోటా.. ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీని ప్రభుత్వమే చేపట్టాలని తల్లిదండ్రులు.. విద్యార్థి సంఘాల నుంచి భారీగా డిమాండ్లు , వినతులు వస్తున్నాయి. ఈ డిమాండ్లకు అనుగుణంగా గత ఏడాది ఉన్నత విద్యా మండలి అధికారులు బి కేటగిరి సీట్లను కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఎంబిబిఎస్ తరహాలో బీటెక్ సీట్లను కూడా ఆన్‌లైన్‌లో భర్తీ చేస్తామని స్పష్టంగా పేర్కొన్నారు.అయితే.. అప్పటి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఈ ఏడాది బీటెక్ లో కొత్త ఫీజులు అమలులోకి రాబోతున్నాయి. ఇప్పటికే ఎంసెట్(ఏప్‌సెట్) ఫలితాలు విడుదలైనా, ఇంకా ప్రవేశాల నోటిఫికేషన్ రాలేదు. ఈ సమయంలోనే బి కేటగిరి సీట్ల భర్తీ విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. ఆన్‌లైన్‌లో యాజమాన్య సీట్లను భర్తీ చేస్తే కళాశాలల అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని వారు భావిస్తున్నారు.

# ఐటీఐలో కోర్సులకు పెరుగుతున్న డిమాండ్..



అమరావతి : యేటా రాష్ట్రంలో ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలు పొందే విద్యార్థుల సంఖ్య తక్కువేమీ కాదు. కెరీర్‌లో త్వరగా స్థిరపడాలని అనుకునే వారికి ఐటీఐ కోర్సులు ఉత్తమమైనవి. అందులో ముఖ్యంగా ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ కోర్సులకు కాస్త డిమాండ్ ఎక్కువే. మొత్తం సీట్లలో 64 శాతం ఈ రెండు ట్రేడులవే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులే కాకుండా ఇంటర్, డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన విద్యార్థులు కూడా ఇప్పుడు ఐటీఐ కోర్సులు చేసేందుకు పోటీ పడుతున్నారు.విజయనగరం జిల్లా వ్యాప్తంగా మొత్తం మూడు ప్రభుత్వ ఐటీఐ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో 612 సీట్లు, 25 ప్రైవేటు ఐటీసీల్లో కలిపి మొత్తం జిల్లా వ్యాప్తంగా 4,108 సీట్లలో యేటా ప్రవేశాలు కల్పిస్తారు. పదోతరగతి విద్యార్హతతో ఏడాది, రెండేళ్ల కోర్సుల్లో కలిపి మొత్తం 19 ట్రేడ్లు అందుబాటులో ఉన్నాయి. రెండేళ్ల కోర్సుల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌లో 3,040 సీట్లు ఉంటే ప్రభుత్వ విద్యలో మాత్రం 160 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ అవకాశాలతో ఇటీవల కాలంలో కోపా కోర్సుకు కూడా డిమాండు పెరుగుతోంది. దీనికి సంబంధించి ప్రభుత్వ యాజమాన్యంలో 96 సీట్లు ఉన్నాయి. డిమాండును బట్టి ప్రైవే టు యాజమాన్యాలు కూడా మరో 144 సీట్లు తెచ్చుకున్నాయి.

**తక్కువ విద్యా అర్హతలతో త్వరగా కెరీర్ లో స్థిరపడే ఛాన్స్..**

రెండేళ్ల కోర్సుల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌తో పాటు ఎలక్ట్రానిక్ మెకానిక్, టర్నర్, మెషినిస్ట్, మోటార్ వెహికల్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఏఓ కెమికల్, సర్వేయర్, పెయింటర్ కోర్సులు కూడా ఐటీఐలో అందుబాటులో ఉంటున్నాయి. ఏడాది కాలంలో పూర్తి చేసే కోర్సుల్లో కంప్యూటర్ ప్రోగ్రామింగ్– కంప్యూటర్ అసిస్టెంట్, షీట్ మెటల్ వర్కర్, కార్పెంటర్, డ్రెస్‌మేకింగ్, డీజిల్ మెకానిక్, ఫైర్ టెక్నాలజీ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయి. పదోతరగతి ఫెయిల్ లేదా ఎనిమిది విద్యార్హతతో వెల్డర్ కోర్సులు కూడా నేర్పుతున్నారు. వీటిల్లో ప్రవేశాలకు మే 24వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని విజయనగరం జిల్లా కన్వీనర్ టి.వి.గిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం ఒరిజినల్ సర్టిఫికెట్లతో సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల మేరకు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన జాబితా వివరాలను జిల్లాకు పంపుతుంది. దీని ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు.

# రాజధాని అమరావతికి క్లియరెన్స్?



అమరావతి : రాజధాని అమరావతిపై నిర్మాణ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ముందడుగు వేయబోతోంది. నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతోంది.అమరావతిలో నిర్మాణాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభానికి నోచుకున్న నేపథ్యంలో.. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోగా ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకుని రావాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపట్టింది.ఈ పరిస్థితుల మధ్య రేపు రాజధాని ప్రాంత అభివృద్ధి మండలి భేటీ కాబోతోంది. ఇది– 48వ సమావేశం. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించనున్నారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది. ఇందులో చర్చకు వచ్చిన అంశాలు, ప్రతిపాదనలను మంత్రివర్గంలో ఆమోదించవచ్చు.కేపిటల్ రీజియన్ పరిధిలో ఇప్పటివరకు మంజూరు చేసిన నిధులు– భూముల కేటాయింపు, చేపట్టిన నిర్మాణ పనులను సమీక్షించడం, జంగిల్ క్లియరెన్స్, రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎక్స్ ప్రెస్ వే, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలపై చర్చిస్తారు. కొత్తగా చేపట్టదలిచిన భూసేకరణ కూడా ఇందులో ప్రస్తావనకు రానుంది.సీఆర్డీఏ 47వ సమావేశంలో ఆమోదించిన ప్రతిపాదనలపైనా చర్చిస్తారు. ఇదివరకు సీఆర్డీఏ భేటీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస భవనాల సముదాయాలు, వాటికి కల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం 1,732.31 కోట్ల రూపాయలకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.లా యూనివర్సిటీ, క్వాంటం వ్యాలీ నిర్మాణానికి కేటాయించిన భూముల స్థితిగతులు ఈ సందర్భంగా చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ రెండింటి కోసం ఇదివరకటి సీఆర్డీఏ సమావే శంలోనే ప్రభుత్వం భూములను కేటాయించింది. ఆదాయపు పన్ను విభాగం, రెడ్ క్రాస్ సొసైటీ, కోస్టల్ బ్యాంక్, ఐఆర్? సీటీసీకి భూములను కేటాయించింది అప్పట్లో.ఆయా అంశాల పై చర్చించి ప్రభుత్వం తుది ఆమోదం తెలపనుంది. సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనలపై మంత్రివర్గం సమావేశంలో చర్చించనుంది ప్రభుత్వం. అనంతరం– వీటన్నింటిపైనా మంత్రివర్గం పచ్చజెండా ఊపితే.. పనులు వేగం పుంజుకొంటాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# నీట మునిగిన మాన్యత టెక్ పార్క్– ఉక్కిరిబిక్కిరి



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడింది. అల్పపీడనంగా మారింది. తీరం వైపు తరుముకొస్తోంది. దీని ప్రభావంతో ఏపీ, కర్ణాటక, తమిళనాడుల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తోన్నాయి.సిలికాన్ సిటీ బెంగళూరుపై దీని ప్రభావం అధికంగా కనిపించింది. నాలుగైదు రోజులుగా ప్రతి సాయంత్రం పూటా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు బెంగళూరును పలకరిస్తోన్నాయి. ఆదివారం దీని తీవ్రత మరింత పెరిగింది. సాయంత్రం మొదలైన భారీ వర్షం రాత్రంతా కుండపోతగా కురిసింది.దీని దెబ్బకు పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వర్షపునీరు పోటెత్తింది. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. బలమైన ఈదురుగాలులకు అనేక చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మే నెలలో ఈ స్థాయిలో అతి భారీ వర్షపాతం నమోదు కావడం 10 సంవత్సరాల తరువాత ఇదే తొలిసారి.ఈ తెల్లవారుజామున 6 గంటల వరకు బెంగళూరు దక్షిణ ప్రాంతంలోని కెంగేరిలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఒక్క రాత్రిలో 132 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందిక్కడ. చామరాజనగర– 130, ఎన్ఎండీసీ క్యాంపస్– 125.8, సోమశెట్టిహళ్లి– 119.5, మాదనాయకనహళ్లి–116.5, యలహంక చౌడేశ్వరి– 103.5 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసింది.కొడిగేహళ్లి– 100, కోరమంగళ– 96, హెచ్ఏఎల్– 93, మార్థహళ్లి– 92, రాజరాజేశ్వరి నగర– 80, హెచ్ఎస్ఆర్ లే అవుట్– 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హెురమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డ్.. ప్రాంతాలన్నీ నీట మునిగాయి.ఈ వర్షాల దెబ్బ ఏ స్థాయిలో ఉందంటే– దేశంలో అతిపెద్ద ఐటీ హబ్ అయిన మాన్యత టెక్ పార్క్ నీట మునిగిపోయింది. 300 ఎకరాల్లో విస్తరించిన టెక్ పార్క్ ఇది. దాదాపుగా అన్ని ఐటీ కంపెనీల కార్యాలయాలు ఇక్కడ తమ కార్యకలాపాలను కొనసాగిస్తోన్నాయి. ఆయా సంస్థల్లో వేలాదిమంది ఉద్యోగులు పని చేస్తుంటారు.అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన హెబ్బాళ– కృష్ణరాజపురం రూట్‌లో ఉంటుందీ పార్క్. అలాంటి టెక్ పార్క్ ప్రాంగణంలోకి వర్షపునీరు పోటెత్తింది. సోమవారం కావడం వల్ల మాన్యత టెక్ పార్క్ లో ఉండే ఐటీ కార్యాలయాలన్నీ కూడా తెరచుకోవాల్సి ఉంది. వర్షపునీరు నిలిచిపోవడం వల్ల ఉద్యోగులకు కొన్ని సంస్థలు వర్క్ ఫ్రమ్ హెూమ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈజీపురాలో ఇళ్లల్లోకి వర్షపునీరు ప్రవేశించింది. హెణ్బూర్ అండర్ పాస్ లో వరదనీరు పోటెత్తడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. శాంతినగర బీఎంటీసీ బస్ డిపోలో మోకాలి లోతు వర్షపు నిలిచింది. ఫలితంగా బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం– భారత్ చుట్టూ



న్యూఢిల్లీ : పొరుగుదేశం ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఆ దేశ ఉత్తర ప్రాంతాన్ని వణికించింది. తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. సరిహద్దు ప్రాంతం కావడం వల్ల పాకిస్తాన్‌లోనూ తేలికపాటి ప్రకంపనలు నమోదయ్యాయి. దీనివల్ల ప్రాణ నష్టం చోటు చేసుకున్నట్లు సమాచారం లేదు.కొన్ని చోట్ల ఆస్తినష్టం సంభవించింది. పలు నివాసాలు బీటలు వారాయి. కొన్ని పాక్షికంగా కూలిపోయాయి. ఆఫ్ఘనిస్తాన్ లో నాలుగు రోజుల్లో భూమి ప్రకంపించడం ఇది నాలుగోసారి. ఆ దేశ ఉత్తరప్రాంతంలోనే ఈ నాలుగు భూకంపాలు నమోదు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.తాజా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా రికార్డయింది. ఈ ఉదయం సరిగ్గా 8:54 నిమిషాలకు 36.41 నార్త్ అక్షాంశం, 70.94 తూర్పు రేఖాంశం పరిధిలోకి వచ్చే ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతం బఘ్లాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించింది. ఉపరితలం నుంచి 140 కిలోమీటర్ల లోతున టెక్టానిక్ ప్లేట్స్‌లల్లో చోటు చేసుకున్న పెను కదలికల వల్ల భూమి ప్రకోపించినట్లు నేషనల్ సెస్మాలజీ సెంటర్ వెల్లడించింది.భూకంపం సంభవించిన వెంటనే స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తరువాత కూడా స్వల్ప స్థాయిలో ప్రకంపనలు సంభవించడం వల్ల ఇళ్లల్లోకి వెళ్లడానికి వెనుకాడారు. చాలా సేపటి వరకు రోడ్ల మీదే గడిపారు.ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తినష్టం సంభవించినట్లు ఇప్పటివరకు సమాచారం అందలేదు. కొన్ని చోట్ల పలు నివాసాలు బీటలు వారినట్లు వార్తలొస్తోన్నాయి. భూకంప కేంద్రం పాకిస్తాన్ తో సరిహద్దులను పంచుకుంటోన్నందున ఆ దేశంలోనూ తేలికపాటి ప్రకంపనలు నమోదయ్యాయి.భారత్ చుట్టూ ఉన్న పాకిస్తాన్, చైనాతో ఆఫ్ఘనిస్తాన్ లో ఈ మధ్యకాలంలో తరచూ భూమి ప్రకోపిస్తోండటం చర్చనీయాం శమౌతోంది. నిజానికి– భూకంపాలు సంభవించే అవకాశం అత్యధికంగా ఉండే దేశాలతో కూడిన రింగ్ ఆఫ్ ఫైర్లో ఆఫ్ఘనిస్తాన్ లేదు. అయినప్పటికీ– ఈ మధ్యకాలంలో ఇక్కడ తరచూ భూమి ప్రకంపిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది ఆఫ్ఘన్. కెనడా, అమెరికా, మెక్సికో, గ్వాటెమాలా, కోస్టారికా, చిలీ, పెరు, ఈక్వెడార్, కొలంబియా, రష్యా, జపాన్, ఫిలిప్పీన్స్, ఇండొనేసియా, పపువా న్యూగినియా, న్యూజిలాండ్.. రింగ్ ఆఫ్ ఫైర్ దేశాలు.2023 అక్టోబర్‌లో ఆఫ్ఘనిస్తాన్ పశ్చిమ ప్రాంతంలో సంభవించిన భారీ భూకంపంలో అంచనాలకు మించి ప్రాణ, ఆస్తినష్టం సంభవించిన విషయం తెలిసిందే. హెరాత్ సిటీలో భూమి ప్రకోపించిన ఘటనలో 1,500 మంది వరకు మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు. భూకంపం సంభవించిన గ్రామాలన్నీ పూర్తిగా నేలమట్టం అయ్యాయి అప్పట్లో.

# కఠోర శిక్షణ.. వెనక్కి తిరిగి వస్తేనే విజయం.. కుంకీ ఏనుగులను ఎలా తయారు చేస్తారో తెలుసా?



అమరావతి : అడవుల్లో సంచరించే ఏనుగుల సమూహం నుండి వేరుపడిన, కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగిన మగ ఏనుగులను గుర్తిస్తారు. వీటిని బంధించేందుకు తక్కువ వయస్సు ఉన్న వాటినే ఎక్కువగా ఎంపిక చేస్తారు. అయితే, ఇటీవల కేరళలో ఒక ఆడ ఏనుగును కూడా కుంకీగా మార్చారు. ఇలా పట్టుకున్న ఏనుగులకు శిక్షణ ఇస్తారు. వాటిని గుర్తించడానికి ప్రత్యేకమైన పేర్లు కూడా పెడతారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. మైసూరు దసరా వేడుకల్లో పాల్గొనే ఏనుగులు కూడా ఈ తరహాకు చెందినవే.

శిక్షణ అనంతరం అడవిలోకి: అటవీ ప్రాంతాల నుంచి పట్టుకొచ్చిన గజరాజులను శిక్షణ శిబిరాలకు తరలిస్తారు. అక్కడ వాటిని ప్రత్యేకమైన కంచెల్లో ఉంచుతారు. మొదటగా ఏనుగులను ప్రశాంతంగా ఉండేలా చూస్తారు. వాటి ప్రవర్తనను బట్టి నెమ్మదిగా శిక్షణ ప్రారంభిస్తారు. తొలుత మావటీలు వాటి దగ్గరకు చేరుకొని వివిధ రకాల సంజ్ఞలను వాటికి అలవాటు చేస్తారు. అలా అలవాటయ్యాక చిన్న చిన్న ఆదేశాలు ఇవ్వడం మొదలుపెడతారు. ఆ ఆదేశాలను పాటిస్తే చెరకు, బెల్లం వంటివి అందిస్తూ వాటిని మచ్చిక చేసుకుంటారు. దీంతో క్రమంగా మావటీలకు, ఏనుగులకు మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుంది.

**వెనక్కి వస్తేనే కుంకీ ఏనుగులు..** : ఆ తర్వాత కుంకీ ఏనుగులను కంచె నుంచి బయటకు తీసుకొచ్చి అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్తారు. అక్కడ అడవి ఏనుగులు వీటిని చూసి ఎలా స్పందిస్తున్నాయి? వాటి ప్రవర్తన ఎలా ఉంది? వంటి విషయాలను పరిశీలించి తిరిగి తీసుకొస్తారు. శిక్షణలో ఈ ముఖ్యమైన దశ దాటాక వాటిని ఒంటరిగా అడవిలో వదిలేస్తారు. అవి తమంతట తామే శిక్షణ శిబిరానికి తిరిగి వస్తే, అవి పూర్తిగా కుంకీ ఏనుగులుగా మారినట్లే భావిస్తారు. వైద్యు లు, అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో దాదాపు మూడు సంవత్సరాల పాటు ఈ కఠినమైన శిక్షణ కొనసాగుతుంది.

ఏపీలోనే శిక్షణ కేంద్రం: ఆంధ్రప్రదేశ్‌లో 2006లో కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం ఏర్పాటైంది. కుప్పం అటవీ డివిజన్ పరిధిలోని ననియాలలో దీనిని స్థాపించారు. వినాయక్, జయంత్ అనే రెండు కుంకీ ఏనుగులు ఇక్కడ ఉండేవి. దాదాపు 17 సంవత్సరాల పాటు అవి సేవలు అందించాయి. ప్రస్తుతం అవి వృద్ధాప్యం కారణంగా సేవలు అందించే స్థితిలో లేవు. దీంతో త్వరలోనే ఈ ఏనుగులు ఏపీకి రానున్నాయి. వాటికి శిక్షణ ఇచ్చిన మావటీలు కూడా వాటితో పాటు రానున్నారు.

చెవిపై తన్నినా, తలపై తట్టినా ఒక సూచన:కుంకీ ఏనుగులకు ఏ సమయంలో ఎలా ప్రవర్తించాలో నేర్పుతారు. మావటీలు వాటి చెవిని కాలుతో తాకితే ముందుకు వెళ్లమని అర్థం. చెవి వెనుక భాగాన్ని గట్టిగా తాకితే వెనక్కి వెళ్లమని సూచన. చెవి మధ్య భాగాన్ని తాకితే అక్కడే ఆగిపోవాలని అర్థం. ఆ తర్వాత అడవి ఏనుగులను ఎలా ఎదుర్కోవాలో కూడా సంకేతాల ద్వారా నేర్పుతారు. మావటీల ఆదేశాలకు అనుగుణంగా ఇవి ప్రవర్తిస్తాయి. అటవీ ఏనుగులను తరిమే ఆపరేషన్లలో కుంకీ ఏనుగులకు మావటీలు ఇచ్చే ఆదేశాలే కీలకం. అందుకే ఈ శిక్షణ ప్రత్యేకంగా ఉంటుంది.

దూసుకొచ్చే ఏనుగులను తరిమికొట్టేస్తాయి: ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం, విజయనగరం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగులు, మనుషుల మధ్య ఘర్షణ తీవ్రంగా ఉంది. ఏనుగులు జనావాసాల్లోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి తెలిపారు. దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతోందని చెప్పారు. జనావాసాల్లోకి వచ్చే అటవీ ఏనుగులను తరిమికొట్టే ఆపరేషన్లలో కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వీటిని ఉపయోగించి అటవీ ఏనుగులను పట్టుకుంటారని ఆయన వెల్లడించారు.

# The Modi Doctrine: India's historic shift from restraint to retaliation

Prime Minister Narendra Modi's doctrine will be etched in history as a transformative policy that decisively redefined India's approach to Pakistan's terror-driven provocations. For decades, cross-border terrorism was treated with diplomatic exchanges and measured responses. But under Modi's leadership, India has declared that terror attacks will henceforth be regarded as acts of war-meriting the severest punishment, including cross-border strikes and direct retaliation against both terrorists and their patrons.An in-depth analysis of Modi's speech exhibits that his doctrine is not mere rhetoric-it has been enforced with unmistakable resolve. The obliteration of nine terror camps and the destruction of eleven Pakistani air bases by India stand as irrefutable evidence of this new policy. The message is unequivocal: extremists, whether sheltered by rogue regimes or operating independently, will be treated as state actors, and both will face retribution.Modi has also used this doctrine to convey a broader global message-Pakistan's terror agenda is not just India's problem. The prime minister has highlighted that Islamabad's terror network has targeted Western powers as well. The tragic 9/11 attacks on the United States and the deadly London Tube bombings have direct links to terrorists trained in Pakistan. In Modi's view, the state and terror are intertwined in Pakistan, making the country complicit in its proxies' actions.India's resolute response during Operation Sindoor, a high-stakes military offensive, has further cemented this policy. The doctrine is clear-Pakistan will face identical, severe consequences if it continues to harbour terrorists or allows its territory to serve as a breeding ground for extremism.Modi's doctrine is a multifaceted strategy with significant diplomatic, military, and strategic implications. His speech has been widely recognised as a statement of India's future policy, echoing the American operation that eliminated Osama bin Laden on Pakistani soil and Israel's retaliatory strikes against Hamas following the murder of innocent civilians. rime Minister Modi's stance has thus placed India in the league of proactive, decisive nations that prioritise their security and sovereignty without succumbing to diplomatic dithering or strategic ambiguity.Modi's doctrine on terrorism has redefined India's strategic response to Pakistan's persistent cross-border terror, establishing a historic precedent where acts of terror are equated to acts of war. This transformative policy shift has not only fortified India's defence posture but has also sent an unequivocal global message-India will retaliate decisively against terrorism, even if it means crossing the Line of Control (LoC).The Modi Doctrine will be remembered for ending the decades-old ambiguity over India's response to Pakistan-sponsored terrorism. By categorically treating terror attacks as acts of war, the doctrine authorises the Indian armed forces to launch punitive strikes, including cross-LoC operations, against terror camps and their patrons. This paradigm shift has brought an end to the era of 'restraint' in the face of terror provocations, ushering in a new era of active deterrence.The 2016 surgical strikes following the Uri attack and the 2019 Balakot airstrikes after the Pulwama incident are vivid examples of this proactive policy. These actions shattered the myth that Pakistan's nuclear arsenal would prevent India from striking back. India's response has forced global powers to re-evaluate their approach to state-sponsored terrorism. It has positioned India as a nation unwilling to bow before terror

# Misinformation: The new frontline in geopolitics

As digital content becomes ammunition, the world faces a critical challenge: to restore information. No longer confined to diplomacy or defense strategy, today's power struggles are fought in the realm of perception — through deepfakes and manipulated media.In today's war-torn world, images and videos don't just go viral, they explode. Like digital bombs, they scatter shards of truth, half-truths, and outright falsehoods across borders, screens, and minds. We are living in an age where one deepfake can shatter diplomatic trust, one AI-generated image can incite unrest, and one viral headline can sabotage years of negotiation. When misinformation and fake news enter this roster of weaponry, the tragedy is compounded. What could have been a moment of resilience turns into a spectacle of doubt and chaos.The recent escalations in the Indian subcontinent stand as a burning example of this. As tensions rose, misinformation surged; fabricated visuals, misattributed videos, and misleading narratives flooded social media. But what stood out was the Indian government's prompt and proactive response: deploying fact-check units, engaging official handles, and taking down false content in real-time. It wasn't just governance; it was communication warfare.Strategic communication in today's geopolitical space has become a battlefield of contending ideas, contrasting perceptions, diverse strategies and complex narratives.In 2025, the framework of the geopolitical landscape has been affected by the geostrategic communication architecture. The entire ecosystem has become a "Bitter Platform of pulls and pressure" a "Tug of War" and "Slanging Match" being played out on different media formats by stakeholders whose image is at stake. The moot question is whether geostrategic communication requires overriding restraints to focus on limits of misuse of content through deepfakes, AI-generated images, falsehood promotion and trigger-generated perception and response.Recent events have shown that the geopolitical space is on a "24x7 Communication Alert". The buzz thereby generated has influenced the contours of the core diplomatic interface and messaging structure. It has also sent warning signals that wrap around "Communication Disorder", misinformation and hyped ecosystem content. The entire communication operation is not a messaging tool, rather it is being positioned as a strategic weapon to misguide and negatively align thereby disturbing the "Information Equilibrium and Discourse".In the good old days, geopolitics was dominated by conventional tools and channels of dissemination, bilateral interface and personal diplomacy interference to counter negative narratives, perceptions and sentiments. Today, the conventional wisdom has been overtaken by "Communication Strikes" which thrive on utilising the space to destabilise, manipulate and churn unwanted crises, narratives and unending falsehoods in an era of instant communication. Policymakers and strategists grapple with the matrix of complex "Communication Intersectio ns" where ground rules are not constant and thrive on fakery and "Communication Escalation" points. Any crisis that impacts geopolitics today thrives on communication disorder, imbalance and asymmetry.The lack of understanding to dissect the negative content amongst the audiences leads to being prey to biased hostile reporting. This has been one of the biggest obstacles to transparency in communicating the right message through the appropriate medium.Fact-checking units have become the new normal of the global order. Image depiction and messaging consistency within the diplomatic landscape have suffered pitfalls due to a lack of reciprocity in outlining events, issues and themes.The Indian subcontinent witnessed this first-hand. As tension escalated, certain media outlets and social platforms were flooded with images and videos purportedly from conflict zones. Many of these were from unrelated incidents or were digitally manipulated to incite public panic. However, Indian authorities acted swiftly: real-time fact-checking, dissemination of verified updates, and coordinated efforts with social media




platforms helped curb the impact. The government of India's Fact Check Unit PIB, under the aegis of the I&B Ministry, played a critical role in stalling the flow of disinformation that flooded the social media space in the recent events of neighbourhood tension.The result? Temporary restoration of the information order in a region otherwise on the brink of digital chaos. The need for a new global information order is acute and arises on account of the gaps and fissures that appear in the messaging and perception terrain.Due to the deep impact of social media, every medium and tool within the geostrategic space is suffering from "Asymmetrical Dynamics". Dynamics related to information overload, overhype infodemics, lack of credibility and the growing role and interplay of non-state elements in the ecosystem.The need today is to use communication not as an adjunct to a strategy and policy, but rather utilise the platform to build trust, confidence, self-belief and transparency and "Positioning Communication Perspective". The problem is that the institutional structures that govern the ecosystem thrive on the "Imbalances Related to Resources, Reach, Accountability and Non-Regulation" of the mediums. It is no rocket science when one notices the biased projection of the Western media on issues that create ripples in the image, perception and narratives. These structures do not facilitate a fair discourse of narratives rather they suffer from communication distortion due to their mantra of knee-jerk communication.Globally, geostrategic practitioners have suffered the menace of fact-checking, to ensure fairness and ethics in information management. This unwanted phenomenon has also thrived due to the lack of "Media literacy" and awareness amongst people, and the inability to critically understand and evaluate content.This phenomenon is one of the biggest push factors ailing the current global information order and has led to distortion and lack of understanding of key issues dominating the media space.In the current global order, geostrategic considerations are certainly playing out in the public domain, rather than in hush-hush corridors of power. Policymakers face the challenge of gestures, curated visuals, amplified images, and digital tools. Invasion that erases trust, cohesion and transparency in the information ecosystem.Geostrategy, today requires a holistic narrative-building exercise wherein traditional and new media formats weave together a predictable and comprehensive narrative. It is a critical factor that must be to weave and check the role and responsibility of AI.Technology-driven communication, that does not obliterate transparency and ethics in the domain of strategic messaging. Global consensuses should not fall prey to the wonder tools and algorithms of AI as it would expose the inbuilt fragility of communication through modern tools techniques and content.What the world needs now is a globally accepted fact-checking protocol; a cooperative network of governments, tech platforms, and neutral watchdogs committed to immediate and effective debunking of misinformation.It must be matched with international investments in media literacy initiatives and cross-border transparency frameworks. In these volatile times, when geopolitics is dictated by optics and perception, the cost of unchecked misinformation is far too high. Strategic communication must be wielded not as a megaphone for chaos, but as a lighthouse of clarity and trust because the war for truth is no less important than the war for peace.

# For a change, Pakistan PM confirms Indian air strikes



The President of Pakistan Shahbaz Sharif has made a pretty significant public statement regarding the ballistic airstrike done by the Indian military. After having received the international media with false statements and fabricated social media posts, the Pakistani leadership has finally acknowledged the military grade movement of India.Today, May 17, 2025, Pakistan's Prime Minister Shehbaz Sharif confirmed that Indian ballistic missiles struck several locations inside Pakistan, including the Nur Khan Airbase in Rawalpindi.It must primarily be noted that this is the first time the Pakistani government officially admitted to such an attack. The missile strikes were part of India's "Operation Sindoor," carried out in response to a deadly terrorist attack in Pahalgam, Jammu and Kashmir, which India blamed on Pakistan-based milita nts.Indian forces reportedly hit 11 military installations across Pakistan, including bases in Sargodha and Skardu, aiming to target terror infrastructure. Pakistan condemned the strikes as an unprovoked act of aggression and warned of retaliation. The country's National Security Council authorized the military to respond at a time and place of its choosing.Meanwhile, the Indian government has already communicated that this ongoing operation is still active and it will be resumed once Pakistan starts provoking India again with their terrorism activities.

## Ashoka University Professor Approaches Supreme Court After Arrest Over 'Operation Sindoor' Facebook Post

Ashoka University professor Ali Khan Mahmudabad, who was arrested by the Haryana Police for a Facebook post related to 'Operation Sindoor', has now approached the Supreme Court seeking relief.The matter was brought to the court's attention by Senior Advocate Kapil Sibal, who mentioned the petition before Chief Justice of India (CJI) BR Gavai on Monday, requesting an urgent listing.Ashoka University Professor Approaches Supreme Court After Arrest Over Operation Sindoor Facebook PostImage Source: X (Ali Khan Mahmudabad)"Mylords, a professor at Ashoka University has been proceeded against for an entirely patriotic statement on Operation Sindoor. Mylords may list it immediately," Sibal said during the brief mention.Responding to the request, CJI Gavai agreed to list the matter day after tomorrow.Earlier, a Magistrate court remanded Professor Mahmudabad to two days of police custody, following his arrest on Sunday.The Narendra Modi administration was chastised by the Congress on Sunday for "double standards" after Ali Khan Mahmudabad, the director of the Political Science Department at Ashoka University, was arrested for posting on Facebook about "Operation Sindoor. The party drew attention to the difference between the absence of accountability for BJP ministers who it alleged had made disparaging statements about the armed services and the prompt action taken against a professor for a "thoughtful" article denouncing violence. "His only error is that he wrote this post," said Congressman Pawan Khera on social media. His name is his other error, implying that the arrest was motivated by religious prejudice.

## India Plans Overhaul Of Metro Rail Policy: Land Laws, Parking, And Revenue Models Under Review

According to The Indian Express, the government is currently considering new laws and policies to speed up metro rail projects and enhance commuter convenience more than 40 years after India's first metro service was introduced. The Union Ministry of Housing and Urban Affairs (MoHUA) recently hosted a meeting in Gandhinagar on March 31 and April 1 to address important changes with senior officials and managing directors of metro rail corporations.Nearly all participants expressed concern about the lengthy land acquisition process for metro projects, mostly because of the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act of 2013's requirement for social impact assessments.India Plans Overhaul of Metro Rail Policy Land Laws Parking and Revenue Models Under Review The conference recommended that other states look at similar amendments to get around the need for social impact assessments for metro projects, citing the exemptions given in Gujarat and Maharashtra.The officials also talked about planned changes to the 1978 Metro Railways (Construction of Works) Act. The existing law does not require a social impact study and simply permits the Union government to purchase land for metro development. Participants suggested amending the Act to give state governments or metro administrations the authority to directly acquire land.The symposium suggested a number of tactics to increase non-fare box revenue. These include allowing long-term leases, promoting

# What About The Book Lokesh Gave To Modi?




It is already known that Telugu Desam party scion Lokesh met with Prime Minister Narendra Modi the other day. The meeting happened in Delhi, and it is one of the most discussed topics in Andhra Pradesh political corridors now.The thing about this meeting is that there was this one very interesting incident when Lokesh gifted a book to the Pri me Minister.Andhra Pradesh Minister for Education, IT, Elec tronics, and RTG, Nara Lokesh, met Prime Minister Narendra Modi in New Delhi on Saturday. He was accompanied by his wife Brahmani and son Devansh.During the meeting, the Prime Minister launched the 'Yuvagalam' Coffee Table Book and received the first copy. The book captures the highlights of Lokesh's historic 3,132-kilometer padayatra which he led before the 2024 elections. The padayatra played an important role in helping the NDA alliance win in Andhra Pradesh.Prime Minister Modi signed the book and gifted the signed copy to Lokesh as a special memory. The meeting was a meaningful and memorable moment for Lokesh and his family.Lokesh thanked the Prime Minister for his continuous support towards the development of Andhra Pradesh. He also appreciated Modi's strong leadership in national security and overall progress of the country. Lokesh requested the Prime Minister to continue guiding Andhra Pradesh and expressed the state's commitment to contribute to the goal of making India a developed nation by 2047.

# Kodipandalu in US: 21 Indians Arrested!




Kodipandalu which is a westernised term for rooster fighting is one of the most popular sports in the Telugu states. During the Sankranti season, the Telugu state of Andhra Pradesh fully indulges in this rooster fighting activity.However, the shocking thing here is that they tradition has crossed the borders and gone from the Telugu states to the United States of America and it has had some pretty significant repercussion. According to the latest reports that are surfacing on social media, it is being established that as many as 21 Indians have been arrested in Dallas when the police is found out about an illegal rooster fight coop.When the police arrived at the scene and checked the locality, it was primarily established that there were multiple roasters that were being trained in cages using illegal injections and performance enhancing drugs.The police immediately took the concerned people into custody, and it is being established that people have been detained till now. On the other hand, as many as 65 roosters have been recovered from this facility in Dallas, United States.To hold such activities in the traditionally favourite Andhra Pradesh. But taking this illegal tradition to the United States of America and getting caught by the local authorities, there is one of the worst things that could have happened to Telugu community.

# Beware Indians: After Deportation, It's Premanent Ban!



It is already known that Donald Trump administration in the United States has been warning, illegal immigration and also the global population about unauthorised to stay in their country. In this context, the Indian embassy has issued a pretty significant warning to the Indian community that has been staying in the United States.According to the Indian embassy, individuals who remain in the United States beyond their permitted duration risk immediate deportation and could face a lifetime ban on reentry.This warning applies to all categories of non-immigrant visas, including tourist, student, business, and work visas. The embassy emphasized that visa holders must leave the U.S. before their authorized stay expires, even if their visa itself remains valid.Additionally, the embassy highlighted that international visitors staying over 30 days must comply with federal registration requirements. Non-compliance could lead to fines, jail time, and permanent ineligibility for future U.S. travel or immigration.The advisory comes amid increasing scrutiny of visa compliance and a crackdown on illegal stays. The U.S. government is reinforcing its stance to deter unauthorized immigration and ensure lawful entry procedures are respected.Indian travelers are strongly advised to understand their visa terms, track their departure deadlines, and avoid overstay at all costs to protect future travel eligibility to the United States.







## విరాట్ కోహ్లీ టీ20 రికార్డును బ్రేక్ చేసిన శుభ్‌మన్ గిల్



ఐపీఎల్ 2025లో అద్భుతంగా పరుగులు సాధిస్తూ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 క్రికెట్‌లో 5000 పరుగులు సాధించి రికార్డు సృష్టించాడు. 5 వేల టీ20 పరుగులు చేసిన అత్యంత వేగవంతమైన భారత ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు.ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. గుజరాత్ టైటాన్స్ ముందు 200 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ టైటాన్స్ వికెట్ కోల్పోకుండానే దానిని చేరుకుంది.గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ ప్రారంభించిన సాయి సుదర్శన్ శుభ్‌మన్ గిల్ వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. గుజరాత్ టైటాన్స్ కేవలం 19 ఓవర్లలోనే విజయ లక్ష్యాన్ని చేరుకుంది. సాయి సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లో 93 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 3 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ టీ20 మ్యాచ్‌లలో 5 వేల పరుగుల మైలురాయిని దాటాడు.శుభ్‌మన్ గిల్ విరాట్ కోహ్లీ గత రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ 167 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ ఇప్పుడు 154 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. టీ20ల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన భారత ఆటగాడు కేఎల్ రాహుల్. కేఎల్ రాహుల్ 143 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని సాధించి మొదటి స్థానంలో నిలిచాడు.

## అంపైర్‌తో కుల్దీప్ యాదవ్ గొడవ!




ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయంపై కుల్దీప్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్‌పై ఎల్బీడబ్ల్యూ అప్పీల్‌పై అంపైర్ నిర్ణయం తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కోపంగా కనిపించాడు. అంపైర్ కుల్దీప్ అప్పీల్‌ను తిరస్కరించాడు. దీని తర్వాత కుల్దీప్ యాదవ్ మైదానంలో అంపైర్‌ను మందలించినట్లు కనిపించింది. అయితే గుజరాత్ టైటాన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును 10 వికెట్ల తేడాతో ఓడించి ప్లేఆఫ్‌కు దూసుకెళ్లింది. ఈ విజయంతో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ కూడా ప్లేఆఫ్స్‌లో చోటు సంపాదించాయి. ఇదిలా ఉండగా ప్లేఆఫ్ స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు పోరాడుతున్నాయి.ఇన్నింగ్స్ 8వ ఓవర్ మొదటి బంతికి కుల్దీప్ తన గూగ్లీతో సాయి సుదర్శన్ ను ఔట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేశారు కానీ అంపైర్ దానిని ఔట్‌గా ఇవ్వలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ అప్పటికే రివ్యూను కోల్పోయింది. అయినప్పటికీ కుల్దీప్ అభ్యర్థన మేరకు కెప్టెన్ అక్షర్ పటేల్ డీఆర్ఎస్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. రీప్లేలలో బంతి లెగ్ స్టంప్ ను తాకినట్లు కనిపించింది. దానిని అంపైర్స్ కాల్ గా పరిగణించారు. అంపైర్ నిర్ణయం వల్ల సాయి సుదర్శన్ తప్పించుకున్నాడు. కుల్దీప్ కు అది నచ్చలేదు. అతను వెళ్లి అంపైర్ తో మాట్లాడాడు. అంపైర్ నిర్ణయంతో కుల్దీప్ కోపంగా ఉన్నాడు.అక్షర్ పటేల్ కుల్దీప్ ను శాంతింపజేశాడు. విషయం అర్థం చేసుకోవడానికి ఫాఫ్ డు ప్లెసిస్ కూడా పరిగెత్తుకు ఒటూ వచ్చాడు. కుల్దీప్ ఐపీఎల్ 'ప్రవర్తనా నియమావళి'ని ఉల్లంఘించినట్లు తేలితే,కుల్దీప్‌కు జరిమానా కూడా విధించవచ్చు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ కేఎల్ రాహుల్ 65 బంతుల్లో 112 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేఎల్ రాహుల్ 14 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టాడు. ఈ క్రమంలో ఢిల్లీ జట్టు 3 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేయగలిగింది. కానీ సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ కలిసి ఈ లక్ష్యాన్ని సులభంగా సాధించారు. వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా కేవలం 19 ఓవర్లలోనే మ్యాచ్ గెలిచారు. సాయి సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది అతని రెండవ ఐపీఎల్ సెంచరీ. సాయి సుదర్శన్ తన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, నాలుగు సిక్సర్లు కొట్టాడు. అదే సమయంలో, గిల్ 53 బంతుల్లో 93 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతను మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు బాదాడు.

## బికినీలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్..



సోషల మీడియా ప్రపంచంలోకి అడుగుపెట్టిన ప్రతి సెలెబ్రిటీ తన ఫొటోలతో నెట్టింట్లో ట్రెండ్ అవుతుంటారు. అలాంటి వారిలో టాప్ లిస్ట్‌లో నిలిచే పేరు పూజా హెగ్డే. ఎప్పుడూ గ్లామర్ గౌన్లు, ట్రెండీ డ్రెస్సులతో అభిమానులని మెస్మరైజ్ చేసే పూజా.. ఇప్పుడు చీరకట్టులో ఎంతో డిఫరెంట్‌గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తాజాగా పూజా హెగ్డే షేర్ చేసిన ఫొటోషూట్ లో ఆమె నీలం రంగు చీరను ధరించి పక్కకు కూర్చొని పుస్తకం చదువుతూ కనిపించింది. ఈ వింటేజ్ క్లాసిక్ స్టైల్‌లో పూజా మోడ్రన్ లుక్‌కు పూర్తిగా భిన్నంగా కనిపించింది. చీరలో ఆమె గ్లో, ఆమె చూపులో ఆ డెప్త్.. అన్నీ కలిపి వింటేజ్ ఫిల్మ్ స్టిల్‌లా చూపిస్తున్నాయి. ఆమె హెయిర్ స్టైల్, జ్యువెలరీ కూడా సంప్రదాయాన్ని చూపిస్తూ, అద్భుతంగా కలిపాయి.పూజా హెగ్డే కెరీర్ గురించి చెప్పాలంటే.. మోడలింగ్‌తో కెరీర్ మొదలుపెట్టి తమిళ సినిమా ద్వారా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో 'ఒక లైలా కోసం', 'ముకుంద' వంటి సినిమాల్లో కనిపించి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'దువ్వాడ జగన్నాథం', 'అల వైకుంఠపురములో', 'అరవింద సమేత' వంటి సూపర్ హిట్ సినిమాలతో తనను హీరోయిన్ గా నిలబెట్టుకుంది.తెలుగుతో పాటు హిందీ సినిమాల్లో కూడా పూజా కెరీర్ నిర్మాణం జరుపుతోంది. బాలీవుడ్‌లో 'హౌస్‌ఫుల్ 4', 'సర్కస్' లాంటి సినిమాల్లో నటించింది. అయితే కొంతకాలంగా ఆమెకు సరైన బ్రేక్ లేకపోవడంతో, కథలు ఎంపికలో కాస్త జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పూజా కొన్ని తమిళ, హిందీ ప్రాజెక్టులతో పాటు ఓ భారీ వెబ్‌సిరీస్‌కూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.ఈ మధ్యకాలంలో గ్లామర్ షూట్లు కాకుండా ఇలాంటి క్లాసిక్ లుక్స్ షేర్ చేస్తూ పూజా ట్రెండ్ మార్చాలని చూస్తోంది. ఆమె చీరలుక్‌కి నెటిజన్ల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు బికినీ లో కూడా పూజా మెస్మరైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక"బికినిలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్" అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు.

## ఆ చిన్న సినిమా ముందు సూర్య మూవీ తేలిపోయిందిగా



ఒకప్పుడంటే చిన్న సినిమాలను తక్కువ చూపు చూసి అసలు ఆ సినిమా వచ్చిందని కూడా తెలియక స్టార్ హీరోలు నటించిన సినిమాలు అందరికీ తెలియడంతో ఎలా ఉన్నా ఆడేవి కానీ ఇప్పుడలా కాదు. సోషల్ మీడియా విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఏ సినిమా బావుంది, ఏ సినిమా బాలేదనే విషయం క్షణాల్లో అందరికీ తెలిసిపోతుంది.చిన్న సినిమా అయినా కంటెంట్ బావుంటే దాన్ని సూపర్ హిట్ చేస్తున్న ఆడియన్స్, అదే కంటెంట్ లేకపోతే ఎంత స్టార్ క్యాస్టింగ్ ఉన్నా దాన్ని లైట్ తీసుకుంటున్నారు. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సినిమాకు అలాంటి పరిస్థితే ఎదురైంది. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్టర్ గా పూజా హెగ్డే, నాజర్, జోజు జార్జ్ లాంటి భారీ క్యాస్టింగ్ తో రెట్రో అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే.గత కొన్ని సినిమాలుగా సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న సూర్యకు, పూజాకు రెట్రో మంచి ఫలితాన్నిస్తుందని ఎంతో ఆశపడ్డారు. రిలీజ్ కు ముందు ఈ సినిమా గురించి కోలీవుడ్ మీడియా, సూర్య ఫ్యాన్స్ ఎంతో గొప్పగా చెప్పారు. కానీ రిలీజ్ రోజే సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. తెలుగు ఆడియన్స్ అయితే రెట్రో చూసి మాకేంటిది అని తలలు పట్టుకుని థియేటర్ల నుంచి బయటకు కూడా వచ్చేశారు.తమిళనాడు లో మొదటి వారం ఫర్వాలేదనిపించిన రెట్రో అక్కడ కూడా ఓ మోస్తరు వసూళ్లనే రాబట్టుకుంది. రెట్రోతో పాటూ రిలీజైన టూరిస్ట్ ఫ్యామిలీ అనే చిన్న సినిమా రెట్రో మూవీ కలెక్షన్లకు చెక్ పెట్టింది. డైరెక్టర్ శశి కుమార్, సిమ్రన్ కీలక పాత్రలు పోషించిన టూరిస్ట్ ఫ్యామిలీ స్టార్ క్యాస్టింగ్ లేకపోయినప్పటికీ కంటెంటే స్టార్ గా నిలబడి ఆడియన్స్ ను బాగా అలరించింది.అభిషన్ అనే కొత్త డైరెక్టర్ తెరకెక్కించిన ఈ టూరిస్ట్ ఫ్యామిలీ రిలీజ్ కు ముందే ప్రివ్యూల నుంచి చాలా మంచి టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత దానికి మౌత్ టాక్ కూడా యాడ్ అవడంతో క్రమంగా కలెక్షన్లు కూడా పెరిగాయి. క్రమంగా సినిమా చూడాలనుకుంటున్న వారికి ఆప్షన్ గా టూరిస్ట్ ఫ్యామిలీ మారింది. మొదటి రోజు రూ.రెండున్నర కోట్లతో మొదలైన టూరిస్ట్ ఫ్యామిలీ ఇప్పుడు రూ.60 కోట్లు క్రాస్ చేసింది. తమిళనాడులో సూర్య సినిమా కంటే టూరిస్ట్ ఫ్యామిలీనే ఎక్కువ కలెక్ట్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

## పడిపోయిన చిత్రం మళ్లీ పైకి లేచిందిలా?

మూడు దశాబ్ధాల తర్వాత కమల్ హాసన్–మణిరత్నం కాంబినేషన్లో సినిమా ప్రకటన ఒక్కసారిగా అంచనాలు పీక్స్ కి వెళ్లాయి. అందుకు తగ్గట్టు కమల్ పాత్రపై రిలీజ్ చేసిన గ్లింప్స్ ఆసక్తిని రెట్టింపు చేసాయి. 'నాయకుడు' తర్వాత ఇద్దరు మరో పెద్ద అద్భుతం చేయబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. అటుపై షూటింగ్ మొదలైన తర్వాత సినిమా గురించి ఎలాంటి హడావుడి కనిపించలేదు.దీంతో మొదలైన అంచనాలు ఒక్కసారిగా డౌన్ అయ్యాయి. అప్ డేట్ కూడా లేకపోవడంతో థగ్ లైఫ్ పై ఎక్కడా ఎలాంటి చర్చకు తావు లేకుండా పోయింది. చిత్రీకరణ పూర్తయిన అనంతరం కూడా ఎలాంటి అప్ డేట్ అందించలేదు. రిలీజ్ విషయంలో కూడా క్లారిటీ లేకపోవడంతో? బజ్ మరింత డౌన్ అయింది. అయితే ఒక్క ట్రైలర్ తో 'థగ్ లైఫ్' ని మళ్లీ అలా పైకి లేపారు. ట్రైలర్ కూడా ఎలాంటి అంచనాలు లేకుండానే రిలీజ్ అయింది. కానీ రిలీజ్ తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ట్రైలర్ ప్రేక్షకుల్ని థ్రిల్ చేసింది.రేర్ కాంబినేషన్ చేతులు కలిపితే ఎలా ఉంటుందో చిన్న ట్రైలర్ తోనే ప్రూవ్ చేసారు. కమల్ రోల్... అందులో ఎమోషన్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. కమల్ –శింబు మధ్య ఘర్షణ వాతావరణం ఎంతో బలంగా కనిపిస్తుంది. నాజర్, జోజు జార్జ్ వంటి సహాయ నటులు కూడా తమ ఆసక్తికరమైన పాత్రలతో బలమైన ముద్ర వేశారు. గ్యాంగ్ స్టర్ డ్రామాలో బలమైన ఎమోషన్ కూడా హైలైట్ అవుతుంది.అన్నింటిని మించి కమల్ –అభిరామి మధ్య లిప్ లాక్ పెను సంచలనమే అయింది. విమర్శలు వ్యక్తమైనప్పటికీ ఆ విమర్శలే కోట్ల రూపాయల పబ్లిసిటీని తెచ్చిపెట్టాయి. కమల్ అభిమానుల ఎటాకింగ్ కూడా సినిమాకు కలిసొచ్చింది. ఈ అంశాలన్ని థగ్ లైఫ్ ని ట్రెండింగ్ లో నిలిచేలా చేసాయి. దీంతో పడపోయిన అంచనాలు మళ్లీ మొదలయ్యాయి. థగ్ లైఫ్ ని జూన్ 5న రిలీజ్ చేస్తున్నారు. పోటీగా సినిమాలు కూడా లేవు. దీంతో ఈసినిమాకు భారీ ఓపెనింగ్స్ కి తిరుగులేదు. పాజిటివ్ టాక్ తెచ్చుకుంటూ వసూళ్ల పరంగానూ చూసే పనిలేదు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST.(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM